మృగశిర కార్తెలో వరిసాగు చేసుకోండి

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

అక్కన్నపేట(హుస్నాబాద్): ప్రకృతి వైపరీత్యాలతో వరి, మొక్కజొన్న వివిధ రకాల పంటలు నష్టపోకుండా ఉండాలంటే రైతులందరూ 45రోజుల ముందుగానే(మృగశిర కార్తె)లో వరి సాగు చేసుకోవాలని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ రైతులకు సూచించారు. అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో రూ.16లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.

ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

ప్రత్యేక రాష్ట్ర అనంతరం తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతిని పల్లెపల్లెలో ప్రజలకు వివరిస్తూ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రతీ గ్రామ చెరువు కట్టపై 100మందికి సహపంక్తి భోజనం ఏర్పాటు చేసే కార్యక్రమం ఉందన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమపథకాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ చెందిన సుమారు 20మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, ఎంపీడీఓ కొప్పుల సత్యపాల్‌రెడ్డి, ఎంపీపీ మాలోతు లక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యురాలు భూక్య మంగ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, సర్పంచ్ పీచర సునీతరామన్న, ఉపసర్పంచ్ గొర్ల రాజు, ఎంపీఓ కవికుమార్, పంచాయతీ కార్యదర్శి కోడిజుట్టు సుభాష్, మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు పాల్గొన్నారు.


కోహెడరూరల్: బీరప్ప కల్యాణంలో ఎమ్మెల్యే

కోహెడరూరల్(హుస్నాబాద్): కురుమ కులస్తుల కులదైవం బీరప్ప దయతో రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో బీరప్ప కామారాతి కల్యాణంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గొల్ల కురుమలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగలు మానవ సంబధాలను బలోపేతం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాము నాగేశ్వరిశ్రీకాంత్, ఎంపీటీసీ కొనె శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప కల్యాణంలో 'వంటేరు' పూజలు


పూజలో వంటేరు ప్రతాప్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్): బొబ్బాయిపల్లి గ్రామంలో యాదవ సంఘం సోమవారం బీరప్ప కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎస్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ, సర్పంచ్ కోల శ్రీనివాస్, కోల రవిందర్‌లు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. కురుమ సంఘం అధ్యక్షుడు బీరప్ప, సభ్యులు బైకని శ్రీశైలం, అయ్యాల్లం, మీస కుమార్ పాల్గొన్నారు.

వెల్కటూరు మత్స్య పారిశ్రామిక సొసైటీ కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన గట్టయ్యకు ధృవీకరణ పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి

సిద్దిపేటఅర్బన్: వెల్కటూరు గ్రామంలో సోమవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు నిర్వహించినట్టు ఎన్నికల అధికారి ప్రవీణ్ రెడ్డి తెలిపారు. సొసైటీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రాచమల్ల గట్టయ్య, ఉపాధ్యక్షుడిగా బొల్లు కనకయ్య, కార్యదర్శిగా బొల్లు రాజేశ్, డైరెక్టర్లుగా రొంపల్లి వీరయ్య, రెడ్డబోయిన యాదయ్య, మటం నర్సింలు, బొల్లు ఎలయ్య, రాచమల్ల కనకయ్య, చామంతుల రాజయ్య ఎన్నికైనట్టు తెలిపారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం


బందారంలో కేంద్రాన్ని పారంభిస్తున్న ఎంపీపీ సుగుణ


పంతుల్ తండాలో శిబిరం ప్రారంభిస్తున్న ఎంపీపీ మాలోతు లక్ష్మి

కొండపాక(గజ్వేల్): బందారంలో సోమవారం ఎంపీపీ ర్యాగల్ల సుగుణ కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ గజ్వేల్లి రజిత, వైద్యులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేటలో..

అక్కన్నపేట(హుస్నాబాద్): ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రెండో విడత కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాలోతు లక్ష్మి అన్నారు. అక్కన్నపేట మండలం పంతుల్‌తండా గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలను చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు భూక్యా మంగ, సర్పంచ్ భూక్యా అశ్విని హేము, వైద్యాధికారి వినిత, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, ఉపాధ్యక్షుడు మాలోతు సత్యంనాయక్, పంచాయతీ కార్యదర్శి సతీష్, పాల్గొన్నారు.

బాలవికాస సంస్థ సేవలు అభినందనీయం

గజ్వేల్‌రూరల్: బాలవికాస సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని సింగాటం గ్రామంలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధీకరణ ప్లాంట్‌ను సోమవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెండ మధుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లేశం, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లలో సమస్యలు పరిష్కరించండి


మాట్లాడుతున్న మద్దుల గాలిరెడ్డి

దుబ్బాక: డబుల్ బెడ్రూం ఇళ్లలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు మద్దుల గాలిరెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక పట్టణంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 66 బ్లాక్‌లో నిర్మించిన ఇళ్లలో వసతులు దారుణంగా తయారయ్యాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మౌలికవసతులు కల్పించాలన్నారు. ఈ సమస్యలను కమిషనర్ గణేశ్ రెడ్డికి, తహసీల్దార్ సలీం మియ్యాకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేష్, ఆంజనేయులు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు 'చాడ' పరామర్శ

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం తోటపల్లి, మహ్మదాపూర్ గ్రామాల్లో పొదిల్ల, రాజనర్సు, పిట్టల వెంకటస్వామిలు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను సోమవారం సీపీఐ నాయకుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. గడిపె మల్లేశ్, పొదిల్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.


తోటపల్లిలో రాజనర్సు కుటుంబాన్ని పరామర్శిస్తున్న చాడ వెంకటరెడ్డి

సంక్షిప్త వార్తలు

◆ ఆలయానికి విరాళం

వర్గల్(గజ్వేల్): వర్గల్ మండలం శాకారం పెద్దమ్మ తల్లి ఆలయానికి సోమవారం మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి రూ.21 విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఆయన వెంట ఉపసర్పంచ్ భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

◆ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

కోహెడ(హుస్నాబాద్): ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా రాజకీయ పార్టీ నాయకులతో డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పొరపాటున ఓటరు తొలగింపు, సవరణలు ఉంటే సరిచూసుకోవాలన్నారు. సవరణ అనంతరం అనుబంధ ఓటరు లిస్టు ఆగస్టు 2న అందుబాటులో ఉంచుతామనానారు. వెంకటేశం, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

◆ విగ్రహ ప్రతిష్ఠోత్సవాలకు ముస్తాబైన బందారం

కొండపాక(గజ్వేల్): కొండపాక మండలంలోని బందారం గ్రామంలో మంగళవారం నుంచి జూన్ 6వ తేదీ వరకు మహంకాళి, దుర్గమ్మ, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లను నిర్వాహకులు పూర్తిచేశారు.

◆ కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠ

జగదేవ్‌పూర్(గజ్వేల్): రామునిబండ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆరాధన, బాలబోగ నివేదన, మహాకుంభరాధన, మూలమంత్రవాసము, రామతారకాస్త్ర, మహామంత్ర హవనము, నిత్య పూర్ణాహుతి, తీర్థప్రసాద, సాయంత్రం సాముహిక విష్ణు సహస్రనామ పారాయణము, మూలమంత్ర హవనము, ధాన్యాధివాసము చేపట్టారు. సర్పంచ్ కుమార్ దంపతులు, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు నరేష్‌గుప్తా హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

◆ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

జగదేవ్‌పూర్(గజ్వేల్): తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ బాలేషం గౌడ్ అన్నారు. సోమవారం మండల కార్యాలయంలోని దశాబ్ది ఉత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2 నుంచి 22 వరకు ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్ఐ కృష్ణమూర్తి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

◆ వీఏఓలకు వేతనాలు పెంచాలి

బెజ్జంకి(సిద్దిపేట): ఐకేపీ వీఏఓలకు వేతనాలు పెంచాలని కోరుతు సోమవారం ఏపీఎం నర్సయ్యకు మండల నాయకులు సమ్మె నోటీసు అందజేశారు.

◆ జాబ్ మేళాలో విద్యార్థుల ఎంపిక

నంగునూరు(సిద్దిపేట): ఎంఎస్ఎన్ ఫార్మ లాబరేటరీస్‌లో ఉద్యోగాల ఎంపికకు సోమవారం నిర్వహించిన జాబ్‌మేళాలో తమ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని నంగునూరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ తెలిపారు. పాలమాకులకు చెందిన వి అజయ్, మగ్దుంపూర్‌కు చెందిన జి. వెంకటేశ్, ఎమ్. శివసాయి ఇంటర్వ్యూలో ప్రతిభ కనబర్చడంతో ఎంపికయ్యారన్నారు.

◆ పల్లెల అభివృద్ధికి పట్టం

జగదేవ్‌పూర్(గజ్వేల్): పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం పట్టం కడుతుందని జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం గొల్లపల్లి గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో పల్లెలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమత అంజిరెడ్డి, ఉపసర్పంచ్ సిద్దులు, ఎంపీడీఓ శ్రీనివాస్‌వర్మ, మాజీ సర్పంచ్ మహేందర్‌గౌడ్, వెంకటచల్మారెడ్డి, పీఆర్ ఎఈ దేవయ్య పాల్గొన్నారు.

◆ రైతులు అధైర్య పడొద్దు

దుబ్బాకరూరల్: మండలంలోని గంభీర్‌పూర్, రామక్కపేట గ్రామాల్లో ఎంపీపీ కొత్త పుష్పలత ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు అధైర్య పడొద్దని, ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. పీఏసీఎస్ చైర్మన్ కై లాష్, బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, కిషన్‌రెడ్డి, ప్రభాకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

◆ వైకుంఠ ధామం ప్రారంభం

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని రాంపల్లిలో నిర్మించిన వైకుంఠ ధామం కొన్నేండ్లుగా వృథాగా ఉంది. ఈంతో మండలానికి చెందిన వృద్ధుడు దారం రాంరెడ్డి దహన సంస్కారాలతో దీన్ని ప్రారంభమైంది. వివరాలు ఇలా ఉన్నాయి..వైకుంఠ ధామంలో సౌకర్యాలు లేకపోవడంతో మూడేళ్లుగా వృథాగానే ఉంటోంది. దహన సంస్కారాల నిమిత్తం సర్పంచ్ చిటుకుల లతా కొంత నగదు సాయం అందజేశారు. ఈ వైకుంఠ ధామంలో వసతులు కల్పించి వినియోగంలోకి తేవాలని గ్రామస్తులు కోరారు.

ముడుపు చెల్లించుకున్న యాదవ సంఘం


విరాళం అందజేస్తున్న అంజిరెడ్డి

ములుగు(గజ్వేల్): 2018లో కట్టిన ముడుపును మండల పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డితో కలసి యాదవ సంఘం సభ్యులు గ్రామస్తులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులకు రూ.6లక్షల విరాళాన్ని బట్టు అంజిరెడ్డి నిర్వాహకులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము కోరుకున్నట్లు గత ఎన్నికల్లో కేసీఆర్‌కు భారీ మెజారిటీ రావడంతో ముడుపును విప్పించినట్లు ఆయన పేర్కొన్నారు. రాజేందర్‌రెడ్డి, వీరేశం, జగదీష్‌గౌడ్, రామస్వామి, వీరయ్యగౌడ్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు బాధాకరం


గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐటీయూ వీఓఏ నాయకులు


దుబ్బాక పోలీస్‌స్టేషన్‌లో వీఓఏలు

గజ్వేల్‌రూరల్: వీవోఏల ధర్నాకు ప్రభుత్వం అనుమతి ఇచ్చి తిరిగి ముందస్తు అరెస్టులు చేయడం బాధాకరమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య మండిపడ్డారు. ఎల్లయ్య, వెంకటచారి, రాములు, రాజులతో పాటు పలువురు వీవోఏలను ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లకుండా సోమవారం ముందస్తుగా అదుపులోకి తీసుకొని గజ్వేల్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు.

దుబ్బాకటౌన్: తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతు హైదరాబాద్ తరలిన వీవోఏ లను దుబ్బాక పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. చిన్ని సుజాత, జింక లక్ష్మణ్, జమున, పద్మ,రాధిక, తదితరులు ఉన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): చలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లకుండా భూంపల్లి పోలీసులు ఐకేపీ వీవోఏలను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

ఘనంగా టీపీటీఎఫ్ అవతరణ దినోత్సవం


ప్రశాంత్‌నగర్: జెండావిష్కరిస్తున్న నాయకులు


గజ్వేల్‌లో జెండావిష్కరిస్తున్న దృశ్యం

దుబ్బాక: తెలంగాణ ప్రోగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ అవతరణ దినోత్సవాన్ని సోమవారం దుబ్బాక పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మండల వనరుల కేంద్రం ఆవరణలో రాజమౌళి పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడు ముందుటుందన్నారు. జిల్లా ఉపాధ్యాక్షుడు అమ్మన నరసింహారెడ్డి, రమేశ్ గౌడ్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ భవన్‌లో జెండా ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు విజయేందర్‌రెడ్డి, రాములు, తిరుపతిరెడ్డి, జమీర్, పద్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్: గజ్వేల్‌లోని ఆ ఫెడరేషన్ కార్యాలయం వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, రాజు మాట్లాడారు. మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఏ. రాంచంద్రం పాల్గొన్నారు.

విద్యారంగానికి ప్రాధాన్యం


నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

చిన్నకోడూరు(సిద్దిపేట): తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తుందని బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు గుజ్జ రాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చౌడారంలో విద్యార్థి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అందుబాటులో విద్య ఉండాలనే సంకల్పంతో గురుకుల పాఠశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, సర్కారు బడుల బలోపేతం వంటివి చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిత బాలయ్య, రాజశేఖర్, లింగం, రాజలింగం, నాగరాజు, పాల్గొన్నారు. అనంతరం విద్యార్థి కమిటీని ఎన్నుకున్నారు.

ఆత్మీయ సమ్మేళనం

నంగునూరు(సిద్దిపేట): గ్రామాల్లో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనానికి అపూర్వ స్పందన లభిస్తోందని బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం జిల్లా మెరుగు మహేశ్ అన్నారు. సోమవారం మగ్దుంపూర్, రాంపూర్ గ్రామాల్లో విద్యార్థి విభాగం నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గోవిందారం రవి, పరిశీలకుడు భిక్షపతినాయక్, ప్రభాకర్‌రెడ్డి, పర్షరాములు, తదితరులు పాల్గొన్నారు.

నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం

మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజిత


సన్మానిస్తున్న నాయకులు

హుస్నాబాద్: ప్రస్తుత జీవన విధానంలో నడక, వ్యాయాయం, పరుగెత్తడం ఒక భాగం కావాలని, దీంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలమని మున్సిపల్ ఛైర్ పర్సన్ ఆకుల రజిత అన్నారు. సోమవారం పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో హుస్నాబాద్ రన్నర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆకుల రజిత, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రఘుపతి రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ నిత్యం పరుగెత్తడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. హుస్నాబాద్ రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రన్నర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమ్మిగల్ల రమేశ్, డాక్టర్ ధర్మా, చింతకింది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత


బాధితుడికి సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న సీఐ రవికుమార్

సిద్దిపేటకమాన్: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సిద్దిపేట వన్‌టౌన్, టూటౌన్ పోలీసులు సీఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి బాధితులకు అందజేశారు. సిద్దిపేట టూటౌన్ సీఐ రవికుమార్, వన్‌టౌన్ ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం..మందపల్లి గ్రామానికి చెందిన కనకయ్య 15రోజుల క్రితం పట్టణంలో తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఐ రవికుమార్ తన సిబ్బందితో సీఈఐఆర్ పోర్టల్ యాప్‌లో సెల్‌ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. అనంతరం ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి రికవరీ చేశారు. అనంతరం బాధితునికి సెల్‌ఫోన్ అందజేశారు. చేగుంట మండలం పోసంపల్లి గ్రామానికి చెందిన సుధాకర్ ఈ నెల 17వ తేదీన సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో అతడు వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ యాప్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించారు.

జగదేవ్‌పూర్..

జగదేవ్‌పూర్(గజ్వేల్): మునిగడప గ్రామానికి చెందిన రవిగౌడ్ 35 రోజుల క్రితం సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో అతను పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ కృష్ణమూర్తి, సిబ్బంది రమేష్ సీఈఐఆర్ పోర్టల్‌తో సెల్‌ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. ఫోన్‌రికవరీ అనంతరం సోమవారం రవిగౌడ్‌కు అప్పగించారు.

క్లుప్తంగా

ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తాం


పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ మీనాక్షి

మునిపల్లి(అందోల్): ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తామని ఎంపీపీ శైలజాశివశంకర్, జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని పెద్దలోడి గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ పార్వతిఅశోక్, ఎంపీటీసీ రేణుకా వెంకటేశం అధ్వర్యంలో ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రన్న, తాటిపల్లి మాజీ సర్పంచ్ నవాజీరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, యూత్ అధ్యక్షులు అనంద్‌రావు, గ్రామశాఖ అధ్యక్షులు మొగులయ్య, నాయకులు సంగయ్య, పిల్లోడి ప్రభు,ధన్‌రాజ్, కోడూర్ శ్యాముల్ పాల్గొన్నారు.

స్వీయ రక్షణకు కరాటే


బహుమతులు అందజేస్తున్న నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): బాలలకు విద్యతో పాటు స్వీయ రక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిన నర్సింలు అన్నారు. జిల్లా యువజన సంక్షేమ, క్రీడల శాఖ సహకారంతో కరాటే అసోసియేషన్ వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ ఆంజనేయులు, యువజన ప్రతినిధి రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ఠోత్సవం


ప్రతిష్ఠోత్సవాల అంకురార్పణ పూజల దృశ్యం

వర్గల్(గజ్వేల్): స్వయంభూ శంభులింగేశ్వరాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానాచార్యులు వీరభద్రయ్య పరివారం వైదిక నిర్వహణలో ఉదయం కార్యసిద్ధి సంకల్పం, గణపతి పూజ, రక్షాబంధనం, ప్రతిష్ఠోత్సవాలకు అంకురార్పణ నిర్వహించారు. యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, సర్వతోభద్ర మండలం, అగ్నిప్రతిష్ఠ, పంచగవ్యాధి క్షీరాదివాసం, జలాదివాసం, గణపతి, నవగ్రహ మూల మంత్ర హోమాది క్రతువులు కొనసాగాయి. సర్పంచ్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ యువత నూతన కమిటీ ఏర్పాటు

దుబ్బాకరూరల్: తాళ్లపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ యువత గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. యువత అధ్యక్షుడిగా అవునూరి నరేశ్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా నాగరాజు, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా గోపరి అశోక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువత విభాగం అధ్యక్షుడు సురేష్‌గౌడ్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ ఆర్థిక లావాదేవీలపై దరఖాస్తు


ఎంపీఓకు దరఖాస్తు అందజేస్తున్న గ్రామస్తులు

దుబ్బాక: దౌల్తాబాద్ మండల పరిధిలోని మహ్మద్‌షా పూర్ గ్రామ పంచాయతీకి సంబంధించి లావాదేవీల వివరాల కోసం సోమవారం గ్రామస్తులు ఎంపీఓ సయ్యద్ గఫూర్ ఖాద్రికి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019నుంచి ఇప్పటి వరకు గ్రామ పంచాయతీకి సంబంధించి ఎస్ఎఫ్‌సీ, జీపీ, 14, 15 ఫైనాన్స్‌ల ద్వారా జరిగిన ఆర్థిక లావాదేవీల వివరాలను కోరామన్నారు. చంద్రా రెడ్డి, నవీన్ యాదవ్, రవీందర్ రెడ్డి, తదితరులున్నారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని రామంచ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో ఎల్లమ్మ కల్యాణం నిర్వహించారు. సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఎల్లమ్మ బోనాలు గ్రామంలో ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచ్ సంతోషి, ఎంపీటీసీ వెంకటలక్ష్మితో పాటు భక్తులు పాల్గొన్నారు.